

మెయిన్‌లో

'అధిక ధరలకు విక్రయిస్తే కేసులు ఖాయం'


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 24 ఏప్రిల్, 2024 | పేజీలు : 4


# ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### ఎస్‌పి రాహుల్ హెగ్డే

**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో జిల్లాలోని సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ భద్రతపై పోలీస్ నోడల్ అధికారులు, ట్రైని ఐపిఎస్, సిఐ,ఎస్‌ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందిగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి, ఓటర్లకు భద్రత కల్పించంలో ఎన్నికల విధుల్లో నియామితులైన అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ మార్గాల్లో స్థితిగతులపై నిశితమైన అవగాహన కలిగి ఉండాలని, స్థానికత కలిగిన సిబ్బందిని పోలింగ్ బూత్‌ల వద్ద, ట్రైసింగ్ ఫోర్స్‌లలో విధులకు కేటాయించవద్దని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సాధారణ విధులు, ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో నిఘా ఉంచాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ఎప్పుడు పర్యటిస్తూ ఎన్నికల నియమావళిపై, ఎన్నికల భద్రతపై కేసులు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏలాంటి సంఘటనలు రిగినా వెంటనే స్పందించి సిబ్బందిని సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన రక్షణ అంశాలను సవరించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించుకోవాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే హోంగార్డులు, పోలీస్, పారామిలిటరి కేంద్ర బలగాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్టంగా వాహనాల తనిఖీలు, మండల, పట్టణ పరిధిలోని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. ఎన్నికల నియమావళికి లోపడి ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని, అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని కోరారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ నోడల్ అధికారి, అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, సూర్యాపేట నోడల్ అధికారి, డిఎస్‌పి రవి, కోదాడ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ట్రైని ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ వీరరాఘవులు, సర్కింగ్ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్, రజితరెడ్డి, రాములు, రామకృష్ణ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నిషేధిత వస్తువులను వాడితే దుకాణ దారులకు జరిమానా

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణంలోని షాప్ యజమానులు ఒకసారి వాడిపారేసే 16 రకాల నిషేధిత వస్తువులను వాడితే జరిమానా తప్పదని మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కే వీరారెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. కేంద్ర పర్యావరణ, అటవి మంత్రిత్వ శాఖ జులై 1 నుంచి 16 రకాల వస్తువులను నిషేదిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసినందున మన పురపాలక సంఘం పరిధినందు కూడా ప్రకటించిన వస్తువులు నిషేధించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇయర్ బడ్స్, బేలున్స్, క్యాండీ, ఐస్క్రీమ్‌ల కోసం వాడే ప్లాస్టిక్ పుల్లలు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ జెండాలు, కప్పులు, గ్లాసులు, పోర్క్‌లు, చెంచాలు, కత్తులు, ట్రేలు, ప్లాస్టిక్ స్వీట్ బాక్స్‌లు, ఆహ్వాన పత్రాలు, సిగరెట్ ప్యాక్కెట్లు, 100 మైక్రాన్స్‌లోపు ఉండే పివిసి బ్యానర్లు, ప్లాస్టిక్ కవర్లు, అలంకరణ కోసం వాడే పాలిస్ట్రైరిన్, థర్మోకోల్ వంటి 16 రకాల వస్తువులు జులై 1నుండి నిషేధించనున్న వస్తువులను ఎవరైనా షాప్ యజమానులు వినియోగించిన రూ.500 నుండి రూ.5,000 వరకు జరిమానా విధించబడునని తెలియజేయనైనది. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# యువతను చైతన్యం చేసేందుకే డ్రాయింగ్ పోటీలు




### కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఓటు ఆవశ్యకత, ఓటుపై యువతను చైతన్యం చేసేందుకే జిల్లా స్థాయి డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9,10వ తరగతి ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ టర్న్ అవుట్ 100శాతం ఉండాలని, ఏలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు వారి తల్లిదండ్రులను చైతన్యం చేయాలని కోరారు. అనంతరం తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులను మొదటి కేటగిరిగా, ఇంటర్, డిగ్రీ విద్యార్థులను రెండవ కేటగిరిగా, ఇతరును మూడవ కేటగిరిగా విభజించి మొత్తం 108 మందికి విద్యార్థులను ఎన్నికల్లో మద్యం, డబ్బు దుర్వినియోగం, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలెన్స్ బహుమతికి ఎంపికైన వారికి రూ. 2వేలు, వెయ్యి, రూ. 500, రూ. 300ల చొప్పున బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్‌విఈఈపి నోడల్ అధికారిగా అశోక్, డిఐఈవో కృష్ణయ్య, కార్యక్రమ ఇన్ చార్జీ, క్వాలిటి కోఆర్డీనేటర్‌గా జనార్ధన్, బాలభవన్ పర్యవేక్షకులు రాధారెడ్డి హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా శిరంశెట్టి ఆనంద్, పల్లె మణిబాబు, రాజు, ఎల్లయ్య, జయకృష్ణలు వ్యవహరించి విజేతలను చరవాణి ద్వారా సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# బిఆర్‌ఎస్ దుకాణం ఖాళీ..కాంగ్రెస్‌లోకి లీడర్ల క్యూ



వివరాలు మెయిన్‌లో...

# ముందుకు సాగని ధాన్యం కోనుగోళ్లు



3 లో

# కొనసాగుతున్న తిరుకల్యాణ మహోత్సవాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణు గోపాల స్వామి ఆలయం నందు అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు మంగళవారం ఐదవరోజుకు చేరుకున్నాయి.మహోత్సవములలో భాగంగా ఉదయం ఆరగింపు, ఉత్సవమూర్తులకు అభిషేకం, యజ్ఞశాల ప్రవేశం, అరమనిమందనం,గరుడ హోమం,కుంకుమ పూజ, ధ్వజారోహణము, నిత్య పూర్ణాహుతి, బలిహరణం, ఆరగింపు, మంగళశాసనం, నిత్యహోమం భేరీ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మ ణ్‌రావు, యజ్ఞాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

# పశుసంరక్షణ యాజమాన్యంపై పోషకులకు అవగాహన

**ప్రజాపక్షం/అనంతగిరి :** ఎండల తీవ్రత దృష్ట్యా పశువుల సంరక్షణ,యాజమాన్యంపై పశుపోషకులకు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నందు అవగాహన కల్పించారు.జిల్లా పశువైద్య,పశుసంవర్ధక అధికారి డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ పశువులకు పచ్చి మేత, నీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండలు పెరిగినందున పశువులు,గొర్రెలు,మేకలను వీలైనంత వరకు ఉదయం,సాయంత్రం వేళల్లో మాత్రమే మేతకు బయటకు తీసుకవెళ్లాలని పశువులను కొట్టాలలో,చెట్ల కింద ఉంచాలని పశు పోషకులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపిడివో నాగేశ్వరరావు, డాక్టర్ సురేంద్ర, ఏవో సతీష్, ఎల్.ఎస్.ఏ చిరంజీవి, జంగ శ్రీను,గోపి పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట ప్రజల సమస్యలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చేస్తున్న ఉద్యమాలు, పోరాటాలకు ఆకర్షితులై జిల్లా కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మాస్ లైన్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విగ్రమ్ భవన్‌లో పలువురు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మోడి ప్రభుత్వ అనుసరిస్తున్న మతతత్వ విధానాలను అడ్డుకోవాలంటే ఉద్యమాలను ఉదృతం చేయాల్సిన పరిస్థితిలు ఏర్పడడంతో మాస్ లైన్ పార్టీ విప్లవ మార్గాన్ని అనుసరిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను ప్రశ్నించడంలో, పేద, బడుగు బలహీన వర్గాలకు మాస్‌లైన్ పార్టీ అన్ని సందర్భంగాల్లో అండగా నిల్సుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు పేర్ల నాగన్న, పిడమర్తి లింగన్నలు పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో నల్గొండ ఉప్పలయ్య, రాజు, ఎల్లమ్మలు ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ముగింపు సందర్భంగా ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రతి తరగతిలో అధికశాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని కోరారు. వేసవి సెలవులు 49 రోజుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాల పునఃప్రారంభం రానున్నట్లు ఆమె తెలిపారు.

# 8 ఎంపి సీట్లు గెలవబోతున్నాం : మాజీ ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/మునుగోడు :** రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలకు బిఆర్‌ఎస్ 8 సీట్లు గెలవబోతున్నామని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో సత్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన టిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భువనగిరి బిఆర్‌ఎస్ అభ్యర్థి బిసి బిడ్డ క్యామా మల్లేశం ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికు వలె పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానంలోఉంటుందని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం బిఆర్‌ఎస్ పార్టీతోనే పేర్కొన్నారు. ఇటీవల పార్టీ నుండి అధికార పార్టీలోకి వెళ్లిన వాళ్ళు గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన నాయకుల తప్ప నికాస్ అయినా బిఆర్‌ఎస్ నాయకులు పార్టీ మారడం లేదని తెలిపారు. బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ గోపగోని వెంకటరమణ గౌడు,సీనియర్ నాయకులు పోలగోని సైదులు గౌడ్,ఈద శరత్ బాబు,ఎడవల్లి సురేష్ కుమార్,ఏరుకొండ శ్రీనివాస్,జక్కలి లోకేష్ యాదవ్ అయిత గోని విజయ్ జంగిలి సాంబయ్య మేకల శ్రీనివాస్ రెడ్డి దుబ్బా రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి, అవకాశవాద కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. మూసిని ప్రక్షాన చేసి తాగు, సాగునీరు అందించాలని అనేక ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. దేశ సంపదను ప్రధాని మోదీ ఉన్నత వర్గాలకు దోచిపెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారని చెప్పారు. భువనగిరి కమ్యూనిస్టు మహనీయుల వారసత్వాన్ని పుచ్చుకోని ప్రజా నాయకునిగా పార్లమెంట్ ఎన్నికల్లో తమ ముందుకు వస్తున్నానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, నాయకులు వనం సోమయ్య, మిట్టపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల పర్వం 5వ రోజు కొనసాగింది. బిఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్ర కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, బొల్లం మల్లయ్య యాదవ్‌లతో కలిసి తమ నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరి చందనకు అందజేశారు. అదే విధంగా ఎస్‌జెపి పార్టీ నుంచి సుంకర లింగయ్య, స్వతంత్ర అభ్యర్థి అఖిల్ సంపంగి, రేల పెద్ద నర్సింహ్మారావు, సుంకరి రమేష్, అబ్దుల్ మాలిక్, కిన్నెర యాదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

# రఘువీర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి



**ప్రజాపక్షం/దేవరకొండ :** నేడు ఉదయం 10.30 గంటలకు నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్న సందర్భంగా కుందూరు రఘువీర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి దేవరకొండ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కేవిఎస్ హరీష్‌బాబు, అధ్యక్షులు ఎన్‌విటి కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, నిరంజన్, అమర్, సురేష్, వెంకటేష్, జగన్, ఆంజనేయులు, జగదీశ్వర్, రాములు, రమేష్, యాదయ్య, రవికుమార్, శ్రీకాంత్, గణేష్, కృష్ణ, కనకదుర్గ, పుష్పలత, సురేష్, శ్రీను, కోర్టు సిబ్బంది శ్యామ్, గోవర్ధన్, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి రాజగోపాల్‌రెడ్డి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మండల పరిధిలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుక్కల ఓంకారం కూతురు పెళ్లికి మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వార 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయగా అట్టి సహాయంను మంగళవారం చండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో కుక్కల ఓంకారం కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఓంకారం కుటుంబం తన కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు,గంట తులసయ్య, మేకల యాదయ్య, సాపిడి రాములు, ఇరిగి రాజు ,సాపిడి రాములు, కడారి లక్ష్మ ణ్ యాదవ్, భూతరాజు ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌ల మ్యూటేషన్లు రద్దు పరుస్తూ కమీషనర్ సర్కులర్ విడుదల

**ప్రజాపక్షం/చండూరు :** ఇటీవల చండూరు మున్సిపాలిటీలో కొందరు తప్పుడు ధృవ పత్రాలను సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న మ్యూటేషన్ డ్యాక్యుమెంట్లను రద్దు పరుస్తూ మంగళవారం చండూరు మున్సిపాలిటీ కమీషనర్ మణి కరణ్ సర్కులర్ విడుదల చేశారు.

# ఎంఎల్‌ఎకు గురప్పజాతర ఆహ్వానపత్రిక అందచేత



**ప్రజాపక్షం/నడిగూడెం :** మండలంలోని రామాపురం గ్రామంలో ఈ నెల 24 నుండి 26 వరకు జరిగే గురప్ప జాతర సందర్భంగా శ్రీ బాలగురప్పస్వామి, గంగమ్మ, చౌడమ్మ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మాతిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం కలసి జాతర ఆహ్వాన పత్రికను అందచేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మెండే శ్రీను,రాజు,గురుస్వామి,బండారు వీర బాబు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు అధ్యక్షతన క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కె. సీతారాంరెడ్డిలు మంగళవారం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోట్ పుస్తకాలను బట్టు మధు క్లబ్ సభ్యుల సహకారంతో రూ.15వేల విలువచేసే 315 నోట్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు చూచిరాత నైపుణ్యం పెరుగుల కొరకు దాతల సహకారంతో ఈ నోట్ పుస్తకాలను పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు.లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు సేవలదించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎంజెఎఫ్ శ్రీనివాస రెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ సభ్యులు మాతంగి సైదులు,గంట రంగారెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు లుకాస్,శ్రీనివాస్,రాచకొండ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రషీద్‌ఖాన్, పద్మావతి, కృష్ణప్రసాద్, పిడి రవి, కళ్యాణి, స్రవంతి, మాధవి, సరస్వతి, నగేష్, భవాని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ముందంజలా

**ప్రజాపక్షం/ఆలేరు :** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే సిపిఎం పార్టీ ముందుంటుందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘనగాని మల్లేష్, కాసుల నరేష్, భువనగిరి గణేష్, రాజేష్, వడ్డేమాన్ విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు తరలిన నాయకులు



ప్రజాపక్షం/మోత్కూర్ : భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి మోత్కూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూర్ బిజెపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గుజ్జ సోమ నరసయ్య, బొట్టు అబ్బయ్య, దొంతి నర సింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, సజ్జన మనో హర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలో చేకూరి మల్లేష్, ఆరే శీను, ఉపాధ్యక్షులు ముత్తినేని తిరుమలేష్, బీసు మధు, ఎడ్ల రాము, గొడుగు చంద్రమౌళి, జిలకర దశరథ, నెలిగొండ మచ్చగిరి, మామిడాల యాకేష్, కన్నెబోయిన కృష్ణ యాదవ్, నల్ల మాసిరెడ్డి, అన్నెపు సత్యనారాయణ, బత్తుల యాదగిరి,భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకులు చాలా మంజుల, ఏషా బోయిన రమణ, మరాఠీ విజయ లక్ష్మి, సోమేశ్వరి తదితరులు తరలి వెళ్లారు.

## కెసిఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/మోత్కూర్ : భువనగిరి పార్ల మెంట్ కాంటెస్టెన్సీలో కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని, బిఆ ర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబో యిన రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్లు కొంతం యాకుబ్ రెడ్డి, తీపిరెడ్డి మేగారెడ్డి కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టి, మాయ మాటలు చెప్పి గద్దెనెక్కారని, కెసిఆర్ చేసిన అభి వృద్ధి పై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రతిసారి కెసిఆర్ ని విమర్శిస్తూ, పబ్బం గడుపుకుం టున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు కొండ సోమల్లు, మర్రి అనిల్, డబ్బేటి శైలజ, మాజీ ఎంపీటీసీలు జంగ శ్రీను, పానుగుల్ల విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్ లు బత్తిని తిరుమలేష్, కడమంచి వస్తాద్, సింగల్ విండో డైరెక్టర్లు సామ పద్మా రెడ్డి, పురుగుల మల్లయ్య, జిల్లా యువజన నాయకులు గంటి దేవ, కూరెళ్ల పరమేష్, ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షులు చెడిపల్లి రఘుపతి, నాయకులు నేర్లకంటి మచ్చగిరి, చొల్లేటి నరేష్, అన్నపు వెంకన్న, దండ్ర కళ్యాణ్, కలవల రాములు, అన్నందాసు విద్యాసాగర్, మొరిగాల వెంకన్న, కనకరాజు, పొన్నె బోయిన మచ్చగిరి, ముక్కామల నితిన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు



ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని ఆయా గ్రామాలలో డిఆర్‌డిఏ, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు వాటి ఆధ్వర్యంలో నడిచే సబ్ కేంద్రాలు ప్రారంభం అయి 15 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్ల నత్తనడకన కొన సాగుతున్నాయని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని మాత్రం రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం లేదని దీంతో రైతులు తీసుకు వచ్చిన ధాన్యం అమ్ముకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు అకాల వర్షాల కారణంగా రైతులు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దైన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందజేసి దళారుల చేతులలో రైతులు మోస పోకుండా చర్యలు తీసు కోవాలని అన్నారు. అదే విధంగా రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించిన మొలకెత్తిన, రంగు మారిన తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండు వేసవిలో జలకళను సంతరించుకున్న పెద్దకాపర్తి చెరువు

ప్రజాపక్షం/చిట్యాల : మండు వేసవిలో జలకళతో కనుల విందు చేస్తుంది నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తిలోని పెద్ద చెరువు. 65వ నెంబర్ జాతీయ రహదా రిపై ఉన్న ఈ చెరువు నిండు కుండలా మారి చూపరులను ఆకట్టుకుంటుంది. ఎండల భగభగలతో అన్ని జలాశయా లలో నీరు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ఈ చెరువు లోకి ఎలా చేరుతుందనేది చాలా మందికి ప్రశ్నార్ధకం. గత పది రోజుల క్రితం ఎండల తీవ్రతకు నీరు ఇంకి పోతున్న దశలో మూసి నదికి అనుసంధానం ఉన్న పిలాయిపల్లి కాలువ ద్వారా పెద్ద మొత్తంలో నీరు చేరుతుంది. కాలు వకు పై భాగంలో ఉన్న వెలిమినేడు, వెల్లంకి తదితర గ్రామాల రైతులు తమ పంట పొలాలకు నీరందడం కోసం కాలువ నీరు క్రింది భాగానికి రాకుండా అడ్డుక ట్టలు వేయడంతో పెద్దకాపర్తి చెరువుకు నీటి రాక ఆగిపో యింది. వేసవికి ముందు చెరువులో నీరు సమృద్ధిగా ఉన్న ప్పటికీ ఎండ వేడికి నీరు ఆవిరి అవుతూ సగానికి పైగా ఖాళీ అయ్యింది. పై ప్రాంత రైతులు తమ సాగునీటి అవస రాలు తీరాక అడ్డుకట్టలు తీసివేయడంతో గత 10 రోజు లుగా పెద్ద కాపర్తి చెరువులోకి సమృద్ధిగా నీరు చేరడం మొదలైంది. మరో రెండు, మూడు రోజులలో చెరువు పూర్తి స్థాయిలో నిండి దిగువ భాగాన ఉన్న ఉరుమడ్ల గ్రామంలోని చెరువులోకి చేరడం మొదలౌతుంది. ఈ చెరు వులో నీరు నిల్వ ఉంటే పెద్దకాపర్తి గ్రామంతో పాటు, ఆరె గూడెం, మొర్సుగూడెం, చిన్నకాపర్తి గ్రామాలతో పాటుగా చిట్యాల పట్టణంలో భూగర్భ జలాలు పెరిగి ప్రజలకు నీటి సమస్య దరిచేరకుండా ఉంటుంది. 133 ఎకరాల ఆయ కట్టు కలిగిన ఈ చెరువు, పూర్తి స్థాయి నీటి మట్టం 16.39 మిలియన్ క్యూబిక్ ఫీట్ల సామర్థ్యం కలిగి ఉంది. చెరువు జలకళను సంతరించుకోవడం పట్ల ఈ ప్రాంత రైతులు, మత్స్యకారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

ప్రజాపక్షం /నార్కట్ పల్లి : ప్రస్తుతం జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంటు ఇన్చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు అన్ని స్థానాలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గెలుపు దిశగా అన్ని నియోజక వర్గంలోని ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు చామల కిరణ్ గెలుపు కొరకు ఎక్కడికి అక్కడ అందరు వారి వారి గ్రామాలు, పట్టణాలలో మన కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోలోని పథకా లను ప్రజలందరికీ తెలియపరచి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించేలా పని చేయాలని వారు కోరారు. ముఖ్యంగా నకిరేకల్ నియోజక వర్గంలో అత్య ధిక మెజారిటీ ఇచ్చి మన ప్రియతమా నేత మన ఎంఎల్ఏ వేముల వీరేశంకి మంచి పేరు తీసుకొచ్చేల అందరూ కష్ట పడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదాసు నర్సింహ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా పృథ్వీరాజ్, శ్రీపతి గణేష్ ,మదాసు విజయ్, జిల్లా చిన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్న మనేనిపల్లిలో నిర్వహించిన చెన్నకేశవ స్వామి, సీతారా ముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎంపిపి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, చెన్నమనేనిపల్లి మాజీ సర్పంచ్ మైనం పాటి వెంకటరెడ్డి, అశ్విన్‌రెడ్డి, మండల యువజన అధ్య క్షుడు మంగ్యానాయక్, రాజిరెడ్డి, దేవేందర్‌గౌడ్, మల్లయ్య, కొండల్, శ్రీనయ్య, శ్రీనివాస్‌రెడ్డి, లోకేష్, సతీష్, నాగయ్య, సైదులు, నాగేష్, పురోహితులు భక్తులు తదిత రులు పాల్గొన్నారు.

## బూర నామినేషన్ కార్యక్రమానికి తరలిన బిజెపి మండల శాఖ



ప్రజాపక్షం/నాంపల్లి : భువనగిరిలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండలం నుండి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సత్యం, ప్రధాన కార్యదర్శులు మంటిపల్లి శ్రీశైలం, భాస్కర్, యువ మోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, వెంకటయ్య,బొంతు వెంక టయ్య,హరి, శ్రీనివాస్, వివిధ గ్రామాల బూత్ అధ్య క్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



ప్రజాపక్షం / చందంపేట : మంగళవారం చందంపేట మండలం గన్నెర్ల పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ మర్ల శ్రీశైలం అనుచరులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎ ల్ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని దేశం లోనే అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో టీపీసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, శ్రీశైలం, జెడ్పిటిసి బుజ్జి, నేరడుగొమ్ము జెడ్పి టిసి బాలు, మాజీఎంపిపి సర్పయ్య, వెంకటయ్య, బిక్కు, రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్య క్షులు హరికృష్ణ,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/నేరేడుచర్ల : ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు కార్మిక,కర్షకవర్గం ప్రతినబూనాలని కోరారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టా లకు తూట్లు పొడిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల న్నింటిని కార్పొరేట్ శక్తులకు అంబానీ,ఆదానీలకు అమ్మి కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని చూస్తుందన్నారు. పది సంవత్సరాల పాలనాకాలంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డంలో విఫలమైందన్నారు.మే 1న కార్మికులు,కర్షకులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి సభలు జరిపి మేడేను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నీలా రామ్మూర్తి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, పట్టణ కమిటీ సభ్యులు కుంకు తిరుపతయ్య, ఆనెగంటి మీనయ్య, కొండపల్లి వరలక్ష్మీ ,ముగ లిచర్ల రుద్రమ్మ, వాసా సంపత్, సట్టు శ్రీను పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



ప్రజాపక్షం/మోత్కూర్ : మంగళవారం పాడిచేడు గ్రామంలో మేత కోసం వెళ్లిన పాడి గేదె విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందింది. అదే గ్రామా నికి చెందిన జిట్ట బుచ్చమ్మ తన గేదెను మేత కోసం పొలా నికి తీసుకెళ్లింది. అప్పటికే అక్కడ కరెంటు వైర్లు తెగి ఉండడంతో గమనించకుండా వెళ్లిన గేదె కరెంటు విద్యుత్ సరఫరా అవుతున్న వైర్లు తగిలి, అక్కడికక్కడే మృతి చెందింది. రెండు రోజుల క్రితం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి, మోత్కూరు మండలంలో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు విరిగి, తీగలు తెగబడ్డాయి. దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందడంతో 70 వేల నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే ఆదు కోవాలని బాధితురాలు విలపించింది.

## కేరళ ఎన్నికల ప్రచారంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఉపేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/మోత్కూర్ : ఏఐసిసి పిలుపుమేరకు కేరళ రాష్ట్రంలోని తిరువ నంతపూర్ పార్లమెంటు పరిధిలో ఎంపీ అభ్యర్థి, కేంద్ర మాజీ మంత్రి శశి థరూర్ గెలుపు కోరుతూ టీపిసీసీ రాష్ట్ర నాయ కులు చింతల ఉపేందర్ రెడ్డి మంగళవారం ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్నారు. కేంద్రంలో రాహుల్ ప్రధాని లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బిఎస్‌పి నుంచి ఎప్పుడో సస్పెండ్ చేశాం

ప్రజాపక్షం /నార్కట్ పల్లి : నార్కట్‌పల్లి మండల ఉపాధ్యక్షుడుగా బెక్కంటి గణేష్ ను బిఎస్‌పి పార్టీ నుండి సస్పెండ్ చేశామని, అతనికి బిఎస్‌పి పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ మండల అధ్య క్షుడు చెర్పుపల్లి శాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పేరు చెప్పుకునే అర్హత లేదని,బిఎ స్పీకి ఆయనకు ఎప్పటినుంచో సంబంధం లేదని,రెండు సంవత్స రాలు ముందే అతని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.

## లక్ష్మినర్సింహ్మాస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో శ్రీ స్వయంబు లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు మండల కేంద్రానికి చెందిన మాజీ జర్నలిస్టు మేడి నరసింహ కుమారుడు మేడి శివ శంకర్ వైద్య ఖర్చుల కోసం మండల కేంద్రనికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర నాయకులు వట్టి శేఖర్ తనవంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జర్నలిస్టు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పలివెల మాజీ సర్పంచ్ చెర్కుపెల్లి వెంకటయ్య , ఈదుల కంటి కైలాసం,పోగుల ప్రకాష్,జంగిలి నాగరాజు, సాగర్ల లింగస్వామి, జిల్లెపెల్లి యాదయ్య, కర్నాటి లింగస్వామి, ఆరేళ్ళ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్‌షోను విజయవంతం చేయాలి : మాజీ మంత్రి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(బుధవారం) సాయంత్రం జిల్లా కేంద్రంలో జరిగే మాజీ సిఎం కెసిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో కోరారు. ఈ రోడ్ షోకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కెసిఆర్‌కు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.

## కార్నర్ మీటింగ్ స్థలాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/భువనగిరి :** ఈ 25వ తేదిన జరిగే బిఆర్ఎస్ రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర్ రావు ప్రసంగించే స్థలాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, కొలుపుల అమరేందర్, పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరువును తీసుకువచ్చిన ప్రభుత్వం : మాజి ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/గుండాల :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి కరువును తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ పాలనలో సాగు తాగు నీటికి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గుండాల మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి గ్రంథాలయ సెంటర్ వరకు భువనగిరి ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు ప్రాంతం నాడు కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందని, రైతులు సంతోషంగా ఉన్నారని, నేడు కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం ఎంపి అభ్యర్థి మల్లేష్ మాట్లాడుతూ తాను కింది స్థాయి నుండి వచ్చిన బడుగు బలహీన వర్గాలకు చెందిన బిసి బిడ్డను అని తనకు పేదల సమస్యలు తెలుసని కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో రాష్ట్రం పది సంవత్సరాలు వెనక్కి పోయిందని అన్నారు. కేంద్రంలో బిజెపి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికి అభివృద్ధి శ్యూన్యం అని కాంగ్రెస్ ఎంపిలు రాష్ట్ర అభివృద్ధి కోసం నోరు విప్పలేదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం క్లిష్ట పరిస్థితిలో ఉందని తనను గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజల గొంతుకను వినిపిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చే ఏ హామీని నెరవేర్చదని అబద్దపు హామీలతో ఓట్లు దండుకోవడమే వారి పని అని అన్నారు. అంతకు ముందు క్యామ మల్లేష్‌కు బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

## మంత్రి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ మండలం చెన్నుగూడెం, దమ్మన్నగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హస్తం కండువాలకు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ జాకిర తాజాయుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి సైదులు, సీనియర్ నాయకులు సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాకేష్, కొండల్, శ్రీను, దుబ్బాక ప్రవీణ్,కిషన్,శంకర్, ఈర్ల స్వామి, ఆరెళ్ళ సైదులు, నక్క నరసింహ, ఈర్ల నరేష్, కే.శంకర్ తదితరులు ఉన్నారు

## కెసిఆర్ పర్యటనను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కేసీఆర్ రోడ్డుషో మిర్యాలగూడలో బుధవారం ప్రారంభమవుతుందని రోడ్డుషో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై లేదన్నారు. 4 నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పాలనకు బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త బాధ్యతగా గుర్తించి ప్రజలకు వివరించాలన్నారు.ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త బాధ్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అడగాలన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,బిఆర్ఎస్‌మండల అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేండ్ల శ్రీధర్, మాజీ ఎంపిపి చిన్నబోయిన సైదులు,కొణతం లచ్చిరెడ్డి, రాపోలు నవీన్,మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎస్ఐ జూకురు సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల, తాళ్ళసింగారం గ్రామాల్లో ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భరోసా కల్పిస్తూ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి దన్నారు. ఓటును ప్రతి ఒక్కరు తప్పక వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకట్ రెడ్డి, సిఐఎస్ఎఫ్ ఫోర్స్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించేది ఎర్ర జెండా అని రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. భువనగిరి పార్లమెంటులో ఎంపీగా పోటీ చేస్తున్న సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి విష్ణు, వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నల్లాలకు పెట్టిన మోటార్లు స్వాధీనం

**ప్రజాపక్షం/సూర్యాపేట :** మున్సిపల్ నల్లాలకు నేరుగా మోటార్ కనెక్షన్లు వినియోగిస్తే శాశ్వతంగా నల్లా కనెక్షన్లను తొలగిస్తామని ఏఈ వరుణ్ అన్నారు. మంగళవారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ నీటి సరఫరా ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరుగా మోటార్ కనెక్షన్లు పెట్టిన వారి నుండి 16 మోటార్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరుగా మోటార్ కనెక్షన్లు వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రూ. 10వేల జరిమానా వేయనున్నట్లు తెలిపారు.

## గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద గుర్రాల ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ ర్యాలీలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, వార్డు కౌన్సిలర్స్ కైరామ్ కొండ వెంకటేష్, వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, ఈరపాక నర్సింహా, పడిగేలా ప్రదీప్, పిట్టల బాలరాజు, బిసుకుంంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతిపట్ల జెడ్పిచైర్మన్ నివాళులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి టౌన్‌లో బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఎన్నబోయిన జహంగీర్ తల్లి ఎన్నబోయిన బుచ్చమ్మ మృతిచెందింది. మంగళవారం విషయం తెలుసుకున్న జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఆమె పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మాజీ కౌన్సిలర్ ఎండీ.ముస్తక్, బిఆర్ఎస్ నాయకులు డొప్ప వెంకటేష్, యాట కుమార్, బచ్చు వెంకటేష్, కొలుపుల నాగరాజు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ రోడ్‌షోను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/భువనగిరి :** బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈనెల 25న భువనగిరికి వస్తుండడంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబోయే రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. మంగళవారం పట్టణ శివారులో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మండల స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించుకోవాలని కోరారు. రోడ్ షో కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, నల్లమస రమేష్ గౌడ్, పుట్ట వీరేష్, చందుపట్ల రాజేశ్వరరావు, కేశపట్నం రమేష్, బాల్గురి మధుసూదన్ రెడ్డి, కంచి మల్లయ్య, నర్సిరెడ్డి, సందల సుధాకర్, అబ్బగాని వెంకట్ గౌడ్, చిన్నం పాండు, ర్యాకల శ్రీనివాస్, కస్తూరి పాండు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలతో మోసపోవద్దు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలచేయడంలో విఫలమైందని మల్లి పార్లమెంటు ఎన్నికల్లో మోసపూరిత హామీలకు మోసపోకుండా బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అమలుచేయడంలో విఫలమైందని ఆరోపించారు. మల్లి పార్లమెంటు ఎన్నికల్లో మోసం చేయడానికి హామీలు ఇస్తున్నారు. ప్రజలు మోసపోవద్దు అని పిలుపునిచ్చారు. భువనగిరిలో ఈనెల 25న కేసీఆర్ రోడ్ షో, బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోస్టుకార్డులు రాసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాద్, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, ఎంపిపి దర్మనాల అంజయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.